# చైత్రహాసిస్వరం

## లోగిశ లక్ష్మీనాయుడు

విశాఖ బస్ కాంప్లెక్స్ పెళ్ళి వారిల్లులా చాలా హడావిడిగా వుంది. ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజి దగ్గర నిరుద్యోగుల్లా... ఈ పవిత్ర భారతంలో పెళ్ళికాని ఆడపడుచుల్లా ఎవరికోసమో నిరీక్షిస్తున్నట్లున్నాయి... బస్సులు!

వాచీ చూసుకున్నాను. నాలుగైంది.

పిఠాపురం వెళ్ళే బస్ వచ్చేసిటైమైంది.

పుస్తకాల షాపు వైపు కదిలేను. బస్సులో కాలక్షేపం కోసం ఓ వారపత్రిక తీసుకుని బ్యాగ్‌లో పెట్టాను. వెనక్కి తిరిగే సరికి నన్నే పరీక్షిస్తున్న ఓ రెండు కళ్ళ వైపు చురుగ్గా చూశాను.

ఆ కళ్ళు... ఏదో రహస్యాన్ని ఛేదించినట్టు

నా ఆలోచన్లలో ఆ అమ్మాయి చోటు చేసుకోసాగింది. బస్ కాన్వెంట్ డాక్ యార్డు రూట్లో పడింది. డిసెంబర్ చలి నాలుగ్గంటలకే తన ప్రతాపం చూపిస్తోంది. అందరూ కర్టెన్‌లు దింపేశారు.

విజయగర్వంతో మెరుస్తున్నాయ్. ఆమెకి ఇరవై ఏళ్ళుండొచ్చు. పొడవు... పొట్టికాని మంచి నిండైన విగ్రహం!

నలుపైనా మంచి కళ ఉట్టిపడుతుందా ముఖంలో!

సాదాచీరలో గొప్పింటి పనిమనిషిలా ఉంది. ఆ కళ్లు నాకేసి చూసి పరిచయం ఉన్నట్టు నవ్వుతున్నాయ్. ఆమె తీరు చూస్తే... వయసుపై బడ్డా పెళ్ళికాని అమ్మాయిలా కనిపిస్తోంది.

ఇంతలో పిఠాపురం బోర్డున్న బస్సువచ్చింది.

జవాలు... వురుకులు... పరుగులు!!

ఖర్చీఫ్ తీసి లేడీస్ వెనుక సీట్లో వేసి నిశ్చింతగా వూపిరి పీల్చుకున్నాను. ఫర్వాలేదు.. నెమ్మదిగా బస్సెక్కొచ్చు!

నా ఆలోచనలు ప్రయాణం వైపు మళ్ళాయి.

మా పిన్ని కూతురు వసంత పెళ్ళికి నేను అనుకోకుండా బయలుదేరాల్సి వచ్చింది.

మగపెళ్ళివారు తమ ఇంటి ముందు పెళ్ళి జరిపించాలని పట్టుపట్టడంతో... పెళ్ళి పిఠాపురంలో ఏర్పాటుచేశారు.

నా ప్రయాణం వెనుక అమ్మా నాన్నల బలవంతం ఉంది. ఆ బలవంతం వెనుక వాళ్ళ స్వార్థం ఉంది.

'పెళ్ళిలో ఏ అమ్మాయి అయినా నా దృష్టిని ఆకర్షించకపోతుందా?' అని వాళ్ళ అభిప్రాయం.

నాకు మాత్రం ఇంత వేగిరం సంసార జంఝాటంలో పడ్డం ఇష్టంలేదు.

బస్ హారన్ మోగడంతో ఉలిక్కిపడి బస్‌వైపు పరుగుతీశాను. నా సీటుతోపాటు కర్చీఫ్ కూడా భద్రంగా ఉంది. కండక్టర్ టిక్కెట్లు కొడుతున్నాడు.

"పిఠా పురం ఒకటిక్కెట్టివ్వండి!" ఇరవై నోటు అందిస్తూ అడిగాను.

నా ముందు సీట్లో కూర్చున్న అమ్మాయి గిరుక్కున వెనుదిరిగి చూసింది. ఇంతక్రితం నే చూసిన అమ్మాయే!

నా మనసులో ఏ మూలో చిన్న 'కల'వరం!

ఆ అమ్మాయి నన్ను గుచ్చి గుచ్చి చూస్తోంది. బస్సులో మంచి కంపెనీ దొరికింది.

నేను కూడా ఆ అమ్మాయి కళ్ళలోకి 'ఆశ'గా చూడ్డం గమనించింది కాబోలు.. చప్పున ముందుకు తిరిగిపోయింది. బస్ స్టార్టయింది.

నా ఆలోచన్లలో ఆ అమ్మాయి చోటు చేసుకోసాగింది. బస్ కాన్వెంట్ డాక్ యార్డు రూట్లో పడింది. డిసెంబర్ చలి నాలుగ్గంటలకే తన ప్రతాపం చూపిస్తోంది. అందరూ చలికి బస్ కర్టెన్‌లు దింపేశారు.

నాలో ఏమూలో 'చలికోరిక' మొదలైంది

ఆ అమ్మాయిని పరిచయం చేసుకుంటే?!

నా ఆలోచనకో రూపాన్నివ్వాలని ముందుకువంగి—

"మీరూ... పిఠాపురమేనా?" అడిగాను.

ఆ అమ్మాయి వెనక్కి తిరిగి.. మెరిసే కళ్ళతో—

"నన్ను గుర్తుపట్టారా?" అంది.

ఆమె మాటల్లో తూర్పు గోదావరి జిల్లా యాస స్పష్టంగా కనిపిస్తోంది. కొంపదీసి ఈమెది ఏలేశ్వరం కాదు కదా?!

నా ఆలోచన్లని ఆటంకం చేస్తూ—

"ఇందాకట్నించి చూస్తున్నానండీ! నన్ను గుర్తు పడతారేమోనని! ఇప్పటికి గుర్తొచ్చానన్నమాట! చాన్నాళ్ళ తర్వాత మా వసంతమ్మ పుణ్యమాని మా వూళ్ళో ఆడుగు పెడుతున్నారు. మిమ్మల్ని చూసి మీ పిన్నిగారే ఆశ్చర్యపోతారు. అంతలా మారిపోయారు!"

అది బస్సు అన్న స్పృహ లేకుండా ఆ అమ్మాయి గడగడా మాట్లాడేస్తుంది.

నా వూహ నిజమే! ఆమెది ఏలేశ్వరమే. చదువుకునే రోజుల్లో వేసవి శెలవులకి మా పిన్నిగారి వూరికి వెళ్ళేనాడిని! చుట్టు ప్రక్కల పిల్లలతో కలిసి మెలిసిపోవడం వలన ఏలేశ్వరం వెళ్ళడమంటే చాలా సరదాగా ఉండేది.

బ్రతుకు తెరువు కోసం ఉద్యోగంలో పడ్డాక ఆ సరదాలన్నీ అప్పుడే పోయాయి. ఎప్పుడో చూసిన నా రూపం ఇప్పటికీ ఆమెలో చెరగకుండా ఉండిపోయిందంటే నన్ను ఎంతలా గుర్తు పెట్టుకుంది?

అప్పటికి ఇప్పటికి నా రూపం నాకే తెలియనంతగా మారిపోయింది.

ఆ అమ్మాయి ముందు బయట పడకుండా—

"మీరు మర్చిపోయారేమోగాని.. నేను మర్చిపోలేదు!" బింకంగా అన్నాను.

"మీరొస్తున్నారని తెలిస్తే మీ బంధువులు ఎంత పొంగిపోతారో?!" ఆ ఆనందాన్ని తానే అనుభవిస్తూ చెప్పింది. నిజమే! మా బంధువర్గానికి నేనంటే పంచ ప్రాణాలు.

పట్టణాల్లో మచ్చుకైనా కానరాని అనురాగ ఆప్యాతలు పల్లెల్లో పుష్కలంగా లభిస్తాయ్.

"మీరు వైజాగ్ ఎందుకొచ్చారు?" ప్రశ్నించాను.


ఆమె నుండి మౌనమే సమాధానమైంది.

గల గలా ప్రవహించే నదికి ఆనకట్ట పడ్డట్టు ఆ అమ్మాయి కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా ఉండిపోయింది.

తర్వాత అన్నది—

"మా అమ్మకి ఒంట్లో బాగోలేదని తెలిసి చూసి పోదామని వచ్చాను!" పొడిపొడిగా

చెప్పింది.
"మీది ఏలేశ్వరం కాదా? మీ అమ్మ ఇక్కడెందుకుంది?" తిరిగి ప్రశ్నించాను.
"మీరు సింహాచలంలో ఎక్కడుంటున్నారు?" ఆ అమ్మాయి మాట మారుస్తూ అడిగింది.
ఎందుకో... ఆమె స్వంత విషయం చెప్పడానికి ఇష్టపడడం లేదు. ఇక అట్టే ప్రశ్నిస్తే బాగోదని మా అడ్రస్ చెప్పాను.
బస్సు 'కీ' ఇచ్చిన బొమ్మలా సర్రున రోడ్డుమీద జారిపోతోంది.
చీకటి నల్లగా వ్యాపిస్తోంది.
దానితోపాటు సన్నగా చలి!
బస్సులో లైట్లు డిమ్‌గా వెలుగుతున్నాయ్! ప్రయాణికులు ఎవరి నిద్రావస్థలో వాళ్ళున్నారు. వార పత్రిక చేతిలోకి తీసుకున్నాను. మనసు పత్రిక మీద లగ్నం కావటంలేదు.
ఎదలో కోర్కెల కుంచుకాగడా మండుతోంది. దానికి వయసుగాలి వెర్రెత్తిస్తోంది.
ఎదురుగా... అందుబాటులో... వయసులో ఉన్న అమ్మాయి! నా మనసు వశం తప్పుతోంది.
ప్రయత్నించడంలో తప్పులేదని ముందుకువంగి ఆమె తలకి ముఖాన్ని ఆనించాను.
నరాలు జివ్వుమన్న ధ్వని.
స్త్రీ సుఖం కోసం వెంపర్లాడే వయసులో అయాచితంగా లభించిన స్త్రీ స్పర్శ ఏదో హాయిని గొల్పుతోంది.



ఆమె ఏమీ అన్లేదు
'హుర్రే' అని అరవాలనిపించింది. 'అమ్మాయి కోపరేషన్ లభించింది' నాలో నేనే సర్ది చెప్పుకున్నాను. బస్సు 'తుని' స్టేషన్లో ఆగింది.
"టీ త్రాగుదాం... రండీ!" ఆహ్వానించాను.
ఆ అమ్మాయి మొహమాటపడుతూనే లేచి నిలుచుంది. నా ఛాతీ ఒక అంగుళం పెరిగింది. కాంప్లెక్స్‌లో 'టీ కార్యక్రమం' ముగించి బస్సెక్కాం! బస్సు స్పీడందుకుంది.
నా ఆలోచనలు కోర్కెల పెట్రోలుతో అంతకంటే వేగంగా ప్రయాణిస్తున్నాయ్.
నా అరచేతిని ఆమె భుజం మీద వేసి నెమ్మదిగా నొక్కాను. ఆమెలో ఎటువంటి చలనం లేదు. నిద్రపోతుంది... లేదు.. అలా నటిస్తోంది.
అలా చేతిని కదిపి... మెడ మీద.. తర్వాత ఎత్తయిన ఆమె వక్షోజాలకి 'టచ్' చేసాను. ఏదో మధురానుభూతి!
కళ్లు అరమోడ్పులు అవుతుండగా —
"చెయ్ తియ్!" ఒక్కసారిగా స్వర్గం నుండి జారి నిప్పుల్లో కుంపటిలో పడిన అనుభూతి.
విసురుగా నా చేతిని తోసేసింది. ఈ హఠాత్పరిణామానికి ప్రమాన్పడిపోయాను. కోపంతో ముక్కు పుటాలు అదురుతుండగా అంది.
"చదువుకోగానే సరికాదు! బుద్ధుండాలి!"
ఛెళ్ళున చెంపమీద కొట్టినట్లుయింది.
"సారీ.. " తల దించుకున్నాను. అయినుండి సమాధానం లేదు. కొంపదీసి పిన్ని వాళ్ళతో చెప్పదుగదా! ఆ ఆలోచనకే ముచ్చెమటలు పోశాయి.
ఎంత అసంబద్ధంగా ప్రవర్తించాను.

ఇప్పుడామ్మాయి అల్లరిపెడితే నలుగురిలో తన పరువేం కావాలి?!

సెల్ఫ్ కాన్ఫిడెన్స్.. సుపీరియారిటీ... మనిషి చేత ఎంత పనైనా చేయిస్తాయ్.

ఆలోచనల్లోనే బస్ పిఠాపురం చేరుకుంది.

ఆమె నిలబడి నా చేతిలో ఐదు రూపాయల నోటు పెట్టింది. ఆ నోటు తుని స్టేషన్‌లో టిఫిన్‌కి నేనిచ్చిన నోటుని గుర్తుకు తెస్తోంది.

ఆమె... గబగబా దిగి వెళ్ళిపోయింది.

జరిగింది పీడకలగా భావించి అడ్రసు పట్టుకుని బయలుదేరాను.

రాత్రి తొమ్మిది గంటలు!

పిఠాపురం నా కళ్ళకి కొత్త అందాల్ని సంతరించుకున్న పదహారేళ్ళ జవ్వనిలా నియోన్ లైట్ల వెలుగులో ఛమక్ మని మెరుస్తోంది. పెళ్ళి వారిల్లు చేరుకున్నాము.

"అన్నయ్య వచ్చాడోచ్!" మా పద్మ నా చేతిలో బ్యాగ్ అందుకుంటూ సంతోషంగా అరిచింది. మా పిన్ని... చిన్నాన్న.. మామయ్య.. నన్ను చుట్టుముట్టి కుశల ప్రశ్నలడిగారు.

"ఏరా రామం? నిన్న ఏలేశ్వరం వచ్చి ఉంటే అందరం కలసి వచ్చేవాళ్ళంగా! ఈ రాత్రి మీరు ఇన్ని తిప్పలు పడే బాధ తప్పేది" అంది పిన్ని.

చిన్నగా నవ్వేసి ఊరుకున్నాను.

భోజనాలుముగించి... మా తమ్ముళ్ళతో చెల్లాయిలతో కబుర్లు చెబుతూ కూర్చున్నాను.

ఇంతలో మా దగ్గరికి తాంబూలాలు పట్టుకుని ఒక అమ్మాయి వచ్చింది.

ఆ అమ్మాయిని చూడగానే స్థాణువైపోయాను

ఆ అమ్మాయే... అవును... బస్సులో నన్ను చెడామడా వాయించిన అమ్మాయే! నా గుండె గుబగుబలాడింది. నా పరిస్థితిని గమనించిన మా చెల్లాయి పద్మ "ఈ అమ్మాయిని గుర్తుపట్టావా? రత్నం!" అని పరిచయం చేసింది.

అన్యమనస్కంగా 'ఆ... ఆ' అన్నాను. ఆ అమ్మాయి రత్నం.. ఏదో పని ఉన్నట్టు అక్కడినుండి గబగబా వెళ్ళిపోయింది.

మా పద్మ చెప్పింది.

"పాపం... వీళ్ళని వీళ్ళ అయ్య రోజూ తాగొచ్చి ఒకటే బాదడం! కొన్నాళ్ళు సహించి ఆపై ఇక భరించలేక మేనమామతో లేచిపోయి వైజాగ్‌లో కాపురం పెట్టింది! ఇది అప్పుడప్పుడు చూడ్డానికి వెళుతుంది" బుగ్గకి చేతులాన్చి పెద్ద ఆరిందాలా చెప్పింది.

ఇంతలో మా పిన్ని వచ్చింది— 'ఏమిటే అన్నా చెల్లెళ్ళ కబుర్లంటూ!'

పద్మ రత్నం గురించి క్లుప్తంగా చెప్పింది.

"ఇలాంటి శుభ కార్యాల్లో ఆ పాపిష్టి వాళ్ళ ప్రస్తావన రాకూడదు. అయినా దీన్నెవడు పిలిచాడు. పిలవని పేరంటానికి 'తగుదునమ్మా' అంటూ వచ్చింది"— మా పిన్ని రత్నంమీద ఒక దులుపు దులిపేసింది.

నేను గిల్టీగా తలదించుకున్నాను. అక్కడితో ఆ సంభాషణకి తెరపడింది.

ఆ రాత్రి—

ముహూర్తానికింకా రెండు గంటలటైముంది. ఒక గంట కునుకు తీస్తే ఒళ్ళు తేలిక పడుతుందని మంచంమీద మేను వాల్చాను. మాగన్నుగా నిద్ర పట్టింది.

ఇంతలో ఎవరో నన్ను కుదిపేసరికి నా నిద్ర పటాపంచలైంది.

ఎదురుగా... రత్నం!

నా కళ్ళని నేనే నమ్మలేకపోయాను. నేలకి చూపులు ఆనించి ఆత్రుతగా చెప్పింది.

ఆ అమ్మాయి మాటలు విని నా గుండె ఆగిపోయింది. పెళ్ళికూతురు... మా చెల్లాయి వసంత... మరో యువకుడితో లేచిపోబోతోంది.

మా మర్యాదని మంటగలిపి.. మా పరువుని నట్టేట ముంచి మా బంధువర్గానికే మాయని మచ్చగా మిగలబోతోంది.

ఎక్కడలేని శక్తి కూడగట్టుకుని... వసంత గదికి వెళ్ళాను! అక్కడలేదు. ఆ రాత్రి మీరు... ఎటువంటి హడావిడి చెయ్యకుండా బస్టాండుకువెళ్ళాను.

పసుపు బట్టల్లో వసంత... మరో యువకుడితో వెళ్ళిపోవడానికి సిద్ధంగా ఉంది.

మర్నాడు—

మా బంధువర్గం అంతా— బస్సుల్లో కూచున్న నాకు 'టాటా' చెబుతున్నారు.

నవదంపతులు చూడముచ్చటగా కన్పిస్తున్నారు. వారి ప్రక్కన... నవ్వుతూ చెయ్యూపుతూ... రత్నం!

'ఈ చీకటి నిజం... మనసులోనే సమాధి అవనీ నేస్తం!' నా మూగబాసని రత్నం అర్థం చేసుకునేఉంటుంది.

బస్సు... భారంగా కదిలింది. *



## ముద్దు

ముద్దు పెట్టుకున్న ప్రియుడు ప్రియురాలితో —

"రాధా. నీ అధరాలు ఎంత మధురంగా వున్నవి?"

"ఇప్పుడే టీ తాగొచ్చానులే గోపీ" ముసిగా నవ్వుతూ చెప్పింది.

--యం.శ్రీధర్ (కర్నూలు)



## నిర్ణయం

ఫలానా దర్శకుడు అయితేనే చేస్తాను. నేను కోరిన హీరోయిన్ అయితే నే డేట్స్ ఇస్తాను అంటున్నానని నామీద లేనిపోని నిందలు వేస్తున్నారు కొందరు. ఇందులో ఎంతమాత్రం నిజంలేదు అన్నారు హీరో సుమన్. ప్రస్తుతం నేను చేస్తున్న మహాయజ్ఞం, భార్గవ్ చిత్రాల దర్శకులిద్దరూ కొత్తవారే. అలాగే నా హీరోయిన్స్ కూడా. నా డేట్స్‌వల్ల అనేక చిత్రాలు ఆగిపోయి నిర్మాతలకు ఎంతో నష్టం కలిగిస్తున్నానని కూడా నామీద ఆరోపణలు ఉన్నాయి. ఆ మధ్య పరిశ్రమలో ఏర్పడిన స్తబ్దతవల్లే షెడ్యూల్స్‌లో మార్పు జరిగింది. ఇకముందు ఇలా జరగకుండా ఈ పుట్టినరోజున మంచి నిర్ణయాలు తీసుకున్నాను అన్నారు హీరో సుమన్.

—వెంకటరావు

